# కవులు- కావ్యాలు

1. నన్నయకు ముందున్న కాలాన్ని ఏమంటారు?

జ. ప్రాఙ్నన్నయ యుగం

2. ఆంధ్రకవితా పోషకుడైన తూర్పు చాళుక్యరాజు?

జ. రాజరాజ నరేంద్రుడు

3. రాజరాజ నరేంద్రుని రాజధాని ?

జ. రాజమహేంద్రవరం

4. రాజరాజనరేంద్రుని కుల బ్రాహ్మణుడు ?

జ. నన్నయ

5. నన్నయ ఏ శతాబ్ది కవి?

జ. 11వ శతాబ్ది కవి (క్రీ.శ 1022 – 1061)

6. భారతం మొదట ఏభాషలో రచించారు?

జ. సంస్కృతం

7. సంస్కృత భారతాన్ని రచించిన కవి ?

జ. వేదవ్యాసుడు

8. కృష్ణద్వైపాయన ముని ఎవరు?

జ. వేదవ్యాసుడు

9. సంస్కృత భారతంలో ఎన్ని పర్వాలున్నాయి?

జ. 100

10. ఆంధ్రమహాభారతంలోని పర్వాల సంఖ్య?

జ. 18

11. సంస్కృత భారతానికి మరో పేరు?

జ. జయము

12. మహాభారతాన్ని ఏమని కీర్తించారు?

జ. పంచమవేదం

13. ధర్మతత్వజ్ఞులు మహాభారతాన్ని ఏమన్నారు?

జ. ధర్మశాస్త్రం

14. కవి వృషభులు భారతాన్ని ఏమన్నారు?

జ. మహాకావ్యం

15. పాండవోత్తముల చరిత్ర నాకు సతతంబు వినంగనభీష్టమెమ్మియిన్ అని ఎవరు ఎవరితో అన్నారు?

జ. రాజరాజనరేంద్రుడు నన్నయతో

16. కవిత్రయంలోని కవులు?

జ. నన్నయ, తిక్కన, ఎర్రన

17. వ్యాసభారతాన్ని ఆంధ్రీకరించిన కవిత్రయంలో మొదటివాడు?

జ. నన్నయ

18. తెలుగు సాహిత్యంలో మొట్టమొదటి గ్రంథస్త కవి?

జ. నన్నయ

19. పద్దెనిమిది పర్వాల భారతేతిహాసంలో నన్నయ రాసిన పర్వాలు?

జ. 2 1/2 పర్వాలు (రెండున్నర పర్వాలు)

20. నన్నయ ఏయే పర్వాలను పూర్తిగా రాశాడు?

జ. ఆది, సభా పర్వాలు

21. నన్నయ అరణ్య పర్వంలో ఎన్ని ఆశ్వాసాలు రాశాడు?

జ. మూడున్నర ఆశ్వాసాలు

22. నన్నయ బిరుదులు?

జ. ఆదికవి, శబ్దశాసనుడు

23. నన్నయ కవితా గుణాల్లో మొదటిది ?

జ. ప్రసన్న కథా కలితార్థయుక్తి

24. 'అక్షర రమ్యత, నానారుచిరార్థ సూక్తి నిధిత్వం' ఎవరి కవితా గుణాలు?

జ. నన్నయ

25. నన్నయ యుగానికి మరో పేరు?

జ. అనువాదయుగం

26. నన్నయ శైలి విధానం?

జ. కథా కథన శైలి

27. నన్నయ భారతాన్ని ఏ విధంగా అనువదించాడు?

జ. స్వేచ్ఛానువాదం

28. నన్నయకు భారతానువాదంలో సహకరించిందెవరు?

జ. నారాయణ భట్టు

SAKSHI